కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోస్ సభ్యులు

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సభ్యులు

కామారెడ్డి, డిసెంబర్ 18 : ఇటీవల ఎన్నికై పదవీ బాధ్యతలు స్వీకరించిన టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలపై అంకితభావంతో పని చేయాలని కలెక్టర్ అన్నారు. ఐక్యమత్యంతో ఉండి జిల్లా అభివృద్ధికిపాటుపడి రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి ముల్క నాగరాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ చక్రధర్, కోశాధికారి దేవరాజు, ఉపాధ్యక్షుడు సాయిలు, లక్ష్మణ్, రాజ్యలక్ష్మి, జాయింట్ సెక్రెటరీ గణేశ్, రమణకుమార్, అబ్దుల్ ఖదీర్, రాజమణి, ఈసీ మెంబర్లు సాయినాథ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనిధి రుణాల పంపిణీ త్వరగా చేపట్టాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, డిసెంబర్ 18 : బ్యాంకు లింకేజీ, శ్రీనిధి రుణాల పంపిణీని త్వరగా చేపట్టాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్ చాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌తో కలిసి బ్యాంకర్లతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ, శ్రీనిధి ద్వారా అర్హత కలిగిన సంఘాలకు రుణాలకు వచ్చే జనవరి 31లోగా టార్గెట్ ప్రకారం పంపిణీ చేపట్టాలని ఆదేశించారు. రూ.250 కోట్ల రుణాలు పంపిణీ టార్గెట్ ఉందని, లక్ష్యానికి అనుగుణంగా పంపిణీ చేయాలని సూచించారు. రుణాల పంపిణీతోపాటు రికవరీ వంద శాతం చేయాలని చెప్పారు. క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షించారు. రివకరీలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, డీపీఎం రవీందర్ పాల్గొన్నారు.

బ్యాంకర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

రాష్ట్రస్థాయి క్రాస్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కామారెడ్డి, డిసెంబర్ 18 : జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో 10వ జిల్లా స్థాయి మెన్ అండ్ ఉమెన్, బాలబాలికల (అండర్-16, 18, 20) క్రీడాకారులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 22వ తేదీ నాగర్ కర్నూల్ జిల్లా వనపర్తిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, కార్యదర్శి అనిల్ కుమార్, దత్తత్రి, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె

కామారెడ్డిలో నిరసన తెలుపుతున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

బోర్లం ప్రభుత్వ మద్దతు తెలుపుతున్న ఎంఈవో నాగేశ్వర్‌రావు

నస్రుల్లాబాద్‌లో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

కామారెడ్డి/బాన్సువాడ రూరల్/నస్రుల్లాబాద్, డిసెంబర్ 18 : పట్టణంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె కొనసాగుతున్నది. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు మున్సిపల్ కార్యాలయం ఎదుట చేప ట్టిన సమ్మె పదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా పట్టణంలో సీఎం, డిప్యూటీ సీఎం ఫొటోలతో మాస్కులు ధరించి ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, తమను రెగ్యులర్ చేయాలని కోరారు. వెంటనే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని బోర్లం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిధిలోని కాంప్లెక్స్ ఉపాధ్యాయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్వ శిక్ష ఉద్యోగులు చేపడుతున్న సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఎంఈవో నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులతో కలిసి తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అయ్యాల సంతోష్, చారి తదితరులు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. నస్రుల్లాబాద్ మండల విద్యాశాఖ అధికారి, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు వారికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో చందర్, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు హన్మాండ్లు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు మోటర్ సైకిళ్లతో పెట్రోలింగ్

పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి

పెట్రోలింగ్ మోటర్ సైకిళ్లను ప్రారంభిస్తున్న పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి, డిసెంబర్ 18 : పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు మోటర్ సైకిళ్లు, బ్లూకోల్ట్స్‌ను పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో రెండు ట్రాఫిక్ పెట్రోలింగ్ మోటర్ సైకిళ్లు, అ అశోక్‌నగర్, స్నేహపూరి కాలనీ, శ్రీరామ్‌నగర్, వివేకానంద, శ్రీనివాసనగర్ తదితర కాలనీలను కలుపుకొని ఒక బ్లూకోల్ట్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో రోజు రోజుకూ ట్రాఫిక్ పెరుగుతున్న కారణంగా ఈ వాహనాలను ప్రారంభించామన్నారు. ఇవి రెండు షిఫ్టులు 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పట్టణంలో ఉన్న ముఖ్యమైన చౌరస్తాల్లో ట్రాఫిక్‌కి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు అశోక్‌నగర్, నిజాంసాగర్ ఎక్స్‌రోడ్, పాత బస్టాండ్, రామారెడ్డి చౌరస్తా, సుభాష్ రోడ్డులో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ప్రజలు పోలీసుల సేవలను వినియోగించుకోవాలని, పోలీసులకు సహకరించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

భిక్కనూరు, డిసెంబర్ 18 : మండలంలోని సిద్ధరామేశ్వనగర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. బస్వాపూర్ గ్రామానికి చెందిన గుడ్డెంగారి సిద్దవ్వ(48)ను బుధవారం సాయంత్రం జాతీయ రహదారిపై ఎంఎస్ఎన్ ఫార్మ కంపెనీకి చెందిన బస్సు ఢీకొట్టింది. దీంతో సిద్దవ్వ అక్కడిక్కడే మృతి చెందింది. ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

వ్యర్థాలతో వస్తువుల తయారీ

కామారెడ్డి, డిసెంబర్ 18 : జిల్లా కేంద్రంలోని భవిత స్కూల్‌లో నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో వ్యర్థాల నుంచి తయారు చేసిన వస్తువులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల నుంచి వ్యర్థాలతో తయారుచేసిన వినూత్న వస్తువులను ప్రదర్శించారని తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీఎస్‌వో సిద్దిరాంరెడ్డి, భౌతిక రసాయన శాస్త్రం ఫోరం అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, ఫోరం ప్రతినిధులు ప్రవీణ్ కుమార్, బయోలజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణాకర్‌రావు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీగాపైకి ఎదగాలి

కామారెడ్డి, డిసెంబర్ 18 : జిల్లా కేంద్రంలోని దళితవాడలోని బాల సదన్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి బుధవారం సందర్శించి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి నిజాయితీగా పైకి ఎదగితే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. అనంతరం వంటగది, స్టోర్ రూమ్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో డీసీపీవో స్రవంతి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల తొలగింపు

గడువు ఇవ్వాలని కోరుతున్న స్థానికులు

అక్రమ కట్టడాలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

కామారెడ్డి, డిసెంబర్ 18 : పట్టణంలోని పలు అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు బుధవారం తొలగించారు. పోక్లెయిన్లు, మున్సిపల్ సిబ్బందితో జన్మభూమి రోడ్, నిజాంసాగర్ రోడ్‌లో అక్రమంగా నిర్మించిన రేకుల షెడ్లను తొలగించారు. పట్టణంలో రోజు రోజుకూ ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా రోడ్లపై ఏర్పాటు చేసిన రేకుల షెడ్లు, అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నామని టీపీవో గిరిధర్ తెలిపారు. ఇప్పటి వరకు 100పైగా అక్రమ నిర్మాణాలను తొలగించామని చెప్పారు. ఎవరైన నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఎక్కువ సమయం ఇవ్వడంతో కోర్టుకు వెళ్లి గడువు కోరుతారనే ఉద్దేశంతో ఒక రోజు మాత్రమే సమయం ఇచ్చి తొలగిస్తున్నామని సమాధానం ఇచ్చారు. అక్రమ నిర్మాణాల తొలగింపు కొనసాగుతుందని తెలిపారు. దీనిపై స్థానికులు తమకు ఎలాంటి సమాచారమూ ఇవ్వకుండా ఒక రోజు ముందు మాత్రమే సమాచారం ఇచ్చి అన్యాయంగా తొలగిస్తున్నారని వాపోయారు. తమకు కొంత వరకు గడువు ఇవ్వాలని కోరుతున్నారు.

జాతీయ రహదారి నిర్మాణంతో

ప్రమాదాల నివారణ

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 18: రోడ్లను విస్తరించడంతో రహదారులపై జరుగుతున్న ప్రమాదాలను నివారించవచ్చని, తద్వారా ప్రజల ప్రాణాలను కాపాడగలుగుతామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. బుధవారం ఆయన అసెంబ్లీలో ఎల్లారెడ్డి మీదుగా విస్తరించనున్న కేకేవై రహదారి గురించి మాట్లాడారు. కేకేవై రోడ్డు విస్తరణ నియోజకవర్గానికి వరంలా మారబోతున్నదన్నారు. ఈ రోడ్డు కరీంనగర్ పట్టణానికి సమీపంలో ఉన్న ఎన్‌హెచ్-563 జంక్షన్ నుంచి ప్రారంభమై, సిరిసిల్లా, కామారెడ్డి ఎన్‌హెచ్-44ను క్రాస్‌చేసి ఎల్లారెడ్డి పట్టణంలోకి ప్రవేశిస్తుందన్నారు. అక్కడినుంచి బొగ్గుగుడిసె చౌరస్తా మీదుగా కొనసాగి నర్సింగరావ్‌పల్లి చౌరస్తా వద్ద ఎన్‌హెచ్ - 161తో కలిసి పోతుందన్నారు. ఒక కార్డు ట్రాక్ రోడ్డును చిన్నచిన్నగా వెడల్పు చేస్తూ ప్రస్తుతమున్న బీటీ రోడ్డు నిర్మించారన్నారు. ప్రస్తుతమున్న రోడ్డు ఎలాంటి జియో మెట్రికల్ డిజైన్ లేకుండా అస్తవ్యస్తంగా ఉన్నదన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులకు మద్దతు

నిజాంసాగర్, డిసెంబర్ 18 : ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బుధవారం జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో నిజాంసాగర్ ఉపాధ్యాయుల తరపున మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతితో అధిక దిగుబడులు

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 18: మొలక వెదజల్లే పద్ధతితో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏరువాక శాస్త్రవేత్తలు అనిల్‌కుమార్‌రెడ్డి, రేవంత్‌నాథన్ అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి పట్టణ శివారు, లింగారెడ్డిపేట్ శివారులోని పంటపొలాల్లో మొలక వెదజల్లే పద్ధతిలో వేసిన వరిని వారు పరిశీలించి రైతులతో మాట్లాడారు. వారివెంట ఏఈవో రాజాగౌడ్, రైతులు కాశీరాం, బాలయ్య, శంకర్, అజయ్, రవి తదితరులున్నారు.

సాగునీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలి

- పోచారం ప్రాజెక్టు నుంచి జనవరి 1న నీటి విడుదల

మండల పరిషత్ కార్యాలయంలో రైతులతో మాట్లాడుతున్న నీటి పారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు

నాగిరెడ్డిపేట, డిసెంబర్ : 18: పోచారం ప్రాజెక్టు నుంచి యాసంగి పంటల సాగు కోసం వదులుతున్న నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని నీటి పారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నీటి విడుదలపై రైతులతో ఏర్పాటు చేసిన తైబందు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టులో 1.65 టీఎంసీల నీరు నిల్వ ఉందని, ప్రధాన కాలువ గేట్ల వద్ద 19.7 అడుగుల నీరు ఉందన్నారు. ప్రాజెక్టు 'ఏ' జోన్ పరిధిలోని 48 డిస్ట్రిబ్యూటర్ల కింద ఉన్న 6,700 ఎకరాల ఆయకట్టుకు యాసంగి పంటల సాగుకు అనుమతులు ఉన్నాయన్నారు. నీటి విడుదలపై రైతులతో చర్చించారు.

ఐదు విడతల్లో నీటి విడుదల..

15 రోజులు నీటి విడుదల.. 10 రోజులు నీటి విడుదలను నిలిపి వేసేందుకు తీర్మాణం చేసినట్లు చెప్పారు. మొదటి విడత జనవరి 1 నుంచి 15 వరకు నీటి విడుదల, 16 నుంచి 25 వరకు నిలిపివేత, 26 నుంచి ఫిబ్రవరి 9 వరకు విడుదల, 10 నుంచి 19 వరకు నిలిపివేత, 20 నుంచి మార్చి 6 వరకు విడుదల, మార్చి 7 నుంచి 16 వరకు నిలిపివేత, 17 నుంచి 31 వరకు విడుదల, 1 ఏప్రిల్ నుంచి 10 వరకు నిలిపివేత, 11 నుంచి 20 వరకు నీటి విడుదల ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఈ అక్షయ్, మాల్తుమ్మెద విండో మాజీ అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్

పోసానిపేట్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్

రామారెడ్డి, డిసెంబర్ 18: మండలంలోని పోసానిపేట్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంబంధిత గ్రామ కార్యదర్శి నరేశ్ చేస్తున్న సర్వే తీరును పరిశీలించి ఆయనకు పలు సూచనలు చేశారు. అనంతరం సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో తిరుపతిరెడ్డిని ఆదేశించారు. ఆయన వెంట మండల స్పెషల్ ఆఫీసర్ సంజయ్‌కుమార్, తహసీల్దార్ సువర్ణ ఉన్నారు.

సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి ..

లింగంపేట, డిసెంబర్ 18: ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు ఎంపిక కోసం నిర్వహిస్తున్న సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మండల పంచాయతీ అధికారి మల్లూరీ సూచించారు. మండలంలోని భవానీపేట, కొయ్యగుండు తండా, లింగంపల్లి, రాంపూర్, జల్దిపల్లి, మెంగారం గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 18: చోరీ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై బొజ్జ మహేశ్ తెలిపారు. బుధవారం ఎల్లారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 16న ఫారూక్ అహ్మద్ ఇంటి ఎదుట ఉన్న గోదాం నుంచి 50వేల రూపాయల విలువగల ఎలక్ట్రికల్ వస్తువుల దొంగతనం విషయంపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు దొంగతనానికి కారణం పట్టణానికి చెందిన నిందితుడు నాగరాజు అని నిర్ధారించారు. నాగరాజును అరెస్ట్ చేసి విచారణ పూర్తిచేసి ఎల్లారెడ్డి కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ నిందితుడికి రిమాండ్ విధించారు. విచారణలో భాగంగా నిందితుడు గత నెలలో పట్టణంలోని తెలంగాణ భవన్‌లో నాలుగు దుకాణాల షట్టర్లను తెరిచి దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడని, అతడు దొంగిలించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

బెజ్‌గాం చెరువు తండా మాజీ సర్పంచ్ మృతి

నాగిరెడ్డిపేట, డిసెంబర్ 18: మండలంలోని బెజ్‌గాం చెరువు తండా తాజా మాజీ సర్పంచ్ మంగ్లీబాయి బుధవారం మృతి చెందినట్లు తండా వాసులు తెలిపారు. ఏడు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె తలకు తీవ్ర గాయమైంది. శస్త్ర చికిత్స జరిగినా అస్వస్థతకు గురికావడంతో..ఇంటి నుంచే చికిత్సకు తీసుకెళ్తున్నారు. కాగా బుధవారం తీవ్ర అస్వస్థతకు గురికాగా దవాఖానకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చెప్పారు.

విద్యార్థుల కోసం ఫూట్ ఓవర్ వంతెన నిర్మించాలి

రామారెడ్డి, డిసెంబర్18 : సదాశివనగర్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న హైవే సిగ్నల్ పాయింట్‌ను స్థానిక సీఐ సంతోష్, ఎస్సై రంజిత్, హైవే అధికారులు బుధవారం సందర్శించారు. ఈ జంక్షన్ వద్ద ప్రమాద నివారణ చర్యల గురించి అధ్యాపకులు, గ్రామస్తులతో చర్చించారు. ఇక్కడ బస్సు షెల్టర్, ఫూట్‌ఓవర్ వంతెన నిర్మిస్తే విద్యార్థులకు రోడ్డు దాటడం సులువవుతుందని, ప్రమాదాలు నివారించవచ్చని వారు సూచించారు. వారి సూచనలకు అధికారులు సానుకూలంగా స్పందించారు. అధికారులవెంట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రకాశ్, మల్లయ్య ఉన్నారు.

లైబ్రరీలకు జిల్లా వ్యాప్తంగా రూ.2.40 కోట్ల బకాయిలు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి

నాగిరెడ్డిపేట గ్రంథాలయం వద్ద గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డిని సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నాగిరెడ్డిపేట, డిసెంబర్ 18: జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాలకు రూ.2.40 కోట్ల బకాయిలు ఉన్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. గ్రంథాలయంలోని గదులు, వసతులను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. గ్రంథాలయంలో కనీస వసతులు లేకపోవడంతో పాఠకులు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. గ్రంథాలయానికి రంగుల వేయడంతో పాటు ఫర్నిచర్,ఫ్యాన్లు, ఇతర మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. జిల్లాలో 2.40 కోట్ల బకాయిలు ఉన్నాయని, ప్రతి యేటా గ్రంథాలయానికి పన్నుల రూపంలో రూ.80 లక్షలు వస్తున్నాయన్నారు. బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంచంద్రారెడ్డి, విఠల్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఆయనను శాలువాతో సత్కరించారు. మోడల్ పక్క భవనంతో పాటు డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఆయనవెంట ఎంపీడీవో ప్రభాకర్, గ్రంథపాలకురాలు మౌనిక, మాజీ ఎంపీపీ రాజ్‌దాస్, నాయకులు ఉన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం..

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 18: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా ఎల్లారెడ్డి గ్రంథాలయానికి వచ్చిన సందర్భంగా మద్ది చంద్రకాంత్‌రెడ్డిని స్థానిక నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఆయనకు బొకేలు అందించి, పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, నాయకులు సాయిబాబు, వినోద్‌గౌడ్, గోపీకృష్ణ, పప్పు వెంకటేశం, ప్రకాశ్, లింగం, ముజీబ్, ఘయాజొద్దీన్ తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

పాస్‌పోర్ట్ పోయినది

★నేను కొండాయి హరీష్ తండ్రి కొండాయి పోశెట్టి ఇ.నెం. 2-17, గ్రా|| జానకంపేట్, మం||ఎడపల్లి ,జి|| నిజామాబాద్, తెలంగాణ రాష్ట్రం నేను 9-12-2024 రోజున ఎడపల్లి నుండి జానకంపేట్‌కు వచ్చేటప్పుడు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.L6713487 ఎక్కడో పడిపోయినది. కావున దొరికిన వారు సంప్రదించండి సెల్: 8498900531

NTZ-000

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మధ్యాహ్న భోజనంలో గుడ్డు లేదు

- మూమెంట్ రిజిస్టర్‌లో సంతకం లేకుండా అందుబాటులో లేని హెచ్ఎం
- ఆర్డీవో మన్నె ప్రభాకర్ ఆగ్రహం

ఎల్లారెడ్డి జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో ప్రభాకర్

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 18: పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో గుడ్డు పెట్టడం లేదని ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిలోని బాలికల పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల హాజరుశాతాన్ని, రికార్డులను పరిశీలించిన అనంతరం ఆయన మధ్యాహ్న భోజనంలో గుడ్డుపెట్టకపోవడంపై ఏజెన్సీ సిబ్బందిని ప్రశ్నించారు. పాఠశాలకు హెచ్ఎం హాజరులేకపోవడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్ఎం, ఎంఈవో వెంకటేశం పాఠశాలలో విధులకు హాజరుకాకపోవడం, మూమెంట్ రిజిస్టర్‌లో సంతకం లేకపోవడం, ఇప్పటికీ నాలుగుసార్లు పాఠశాలను తనిఖీ చేసినా, ఏనాడు హెచ్ఎం వెంకటేశం అందుబాటులో లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో గైర్హాజరైన ముగ్గురు టీచర్లు సీఎల్ పెట్టినట్లుగా చెప్పారని, కానీ వారి లీవ్‌లెటర్లు ఎక్కడా లేవన్నారు. పాఠశాలలో హెచ్ఎం నిర్వహణ, అజమాయిషీ సరిగ్గా లేదని ఆయన ఆరోపించారు. పాఠశాల నిర్వహణను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్, డీఈవోకు రిపోర్టు పంపినట్లు తెలిపారు. ఈ విషయంపై పాఠశాల హెచ్ఎం, ఎంఈవో వెంకటేశంను ప్రశ్నించగా ఉదయం నుంచి పట్టణంలోని కేజీబీవీ, గూడెం, ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం నుంచి కాంప్లెక్స్ సమావేశంలో ఉండడంతో పాఠశాలలో అందుబాటులో లేమని అన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలు పెంచాలి

పెద్ద కొడప్‌గల్, డిసెంబర్ 18 : విద్యార్థుల సామర్థ్యాలు పెంచేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో ప్రవీణ్‌కుమార్ సూచించారు. మండలంలోని వడ్లం ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు.

విద్యార్థులకు సైబర్ నేరాలపై అ